Sakshi                                        Dt 31/12/16.

## సీఎంఏ కోర్సుకు ఉపాధి అవకాశాలు పుష్కలం



మాట్లాడుతున్న సీఎంఏ ఇండియా అధ్యక్షుడు కెఆర్.ఠాకూర్

హిమాయత్‌నగర్: దేశంలో కాస్ట్‌మేనేజ్‌మెంట్ అకౌంట్స్ కోర్సుకు(సీఎంఏ) ఉపాధి అవకాశాలు విరివిగా ఉన్నాయని కాస్ట్ మేనేజ్‌మెంట్స్ అకౌంట్స్ ఇండియా అధ్యక్షుడు కెఆర్.ఠాకూర్ అన్నారు. హిమాయత్‌నగర్‌లోని సీఎంఏ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ డి.సూర్యప్రకాశం, సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ మెంబర్ వి.మురళీ, కౌన్సిల్ సభ్యులు సుంకర పాపారావు, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు జగన్మోహన్‌రావు, టి.జితేందర్‌తో కలిసి ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో జీఎస్టీ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో ఈ కోర్సు చేసిన వారికి ఉపాధి అవకాశాలు అద్భుతంగా ఉంటాయన్నారు. ప్రధాని ఇచ్చిన మేక్ ఇన్ ఇండియా పిలుపు మేరకు ఈ ఏడాది కొత్తగా సిలబస్‌ను ప్రవేశపెట్టామన్నారు.

Andhra prabha    Dt 31/12/16.

# కాస్ట్ మేనేజ్‌మెంట్స్ అకౌంట్స్ కోర్సుకు మెరుగైన ఉపాధి అవకాశాలు

వల్లకుంట, డిసెంబర్ 30 (ఇఎన్ఎస్): కాస్ట్ మేనేజ్‌మెంట్ అకౌంట్స్ కోర్సుకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని కాస్ట్ మేనేజ్‌మెంట్స్ అకౌంట్స్ ఇండియా అధ్యక్షుడు మానస్ కెఆర్ ఠాకూర్ అన్నారు. దీనిపై విద్యార్థులలో ఎన్నో అపోహలు ఉన్నాయని విద్యార్థులు వాస్తవాలు తెలుసుకొని మంచి అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. శుక్రవారంనాడు హిమాయత్‌నగర్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో సిఎంఎ చైర్మన్ డి. సూర్యప్రకాశం, సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ మెంబర్ వి. మురళి, కౌన్సిల్ సభ్యులు సుంకర పాపారావు, సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు జగన్మోహన్‌రావు, టి. జితేందర్ రావులతో కలిసి ఆయన మాట్లాడుతూ కాస్ట్ మేనేజ్‌మెంట్ అకౌంట్స్ కోర్సుకు కొత్త సిలబస్ ప్రవేశపెట్టామని చెప్పారు. జిఎస్టీ బిల్లు పార్లమెంటు ఆమోదం పొందిన నేపథ్యంలో అది అమలులోకి వస్తే కాస్ట్ మేనేజ్‌మెంట్ అకౌంట్స్ చేసిన వారికి మంచి అవకాశాలు వస్తాయని అన్నారు. ప్రతి పరిశ్రమలో తయారయ్యే వస్తువు ధర సిఎంఎ పూర్తి చేసిన వారే నిర్ణయిస్తారని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోడి మేకిన్ ఇండియా పిలుపు మేరకు సిఎంఎ పూర్తిచేసిన విద్యార్థులకు మరిన్ని అవకాశాలు కల్పించడానికి తాము కృషిచేస్తున్నట్టు పేర్కొన్నారు. సిఎంఎ పాసయిన విద్యార్థులకు వెంటనే జాబ్ వస్తుందని మంచి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. సిఎంఎ 1959లో ప్రారంభమైందని 94 బ్రాంచ్‌లు ఉన్నాయని తెలిపారు. విదేశాలలో 9 చాప్టర్స్ ఉన్నాయన్నారు. పరిశ్రమలకు కావాల్సిన ప్రతిభావంతులైన వ్యక్తులను తీర్చిదిద్దడమే సిఎంఎ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. పబ్లిక్ సెక్టార్ రంగంలో సిఎంఎ పాసయిన వారికి మంచి అవకాశాలు లభిస్తున్నాయని వివరించారు. దీనిపై కొందరికి అవగాహన లేక ఇది చాలా క్లిష్టమైన కోర్సుగా భావిస్తున్నారని కష్టపడి చదివితే విద్యార్థులు ఏదైనా సాధించవచ్చని చెప్పారు. జిఎస్టీ బిల్లు అమలులోకి వస్తే అన్ని పన్నులు ఒకే గొడుగు కిందకు వస్తాయని అప్పుడు వీరికి మరింత డిమాండ్ పెరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్‌ను కలిసి తాము రూపొందించిన నివేదిక అందజేసినట్టు చెప్పారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీఎంఏ అధ్యక్షుడు మానస్ ఠాకూర్

Eenadu    Dt. 31/12/16.

# కాస్ట్ అకౌంటెంట్స్‌కు అవకాశాలు పుష్కలం

కవాడిగూడ, న్యూస్‌టుడే: కాస్ట్ అకౌంటెంట్ కోర్సు పూర్తిచేసిన వారికి అవకాశాలు పుష్కలంగా ఉంటాయని ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు మానస్‌కుమార్ ఠాకూర్ అన్నారు. దోమలగూడలోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ కోర్సు దరఖాస్తులను ఆయన విడుదల చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ తర్వాత కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ మూడేళ్లు, డిగ్రీ అనంతరం రెండేళ్ల కోర్సు ఉంటుందన్నారు. దరఖాస్తులు ఆన్‌లైన్‌లోనూ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, లేదా దోమలగూడలోని తమ కార్యాలయంలో తీసుకుని జనవరి 31 లోగా సమర్పించవచ్చని చెప్పారు. ఫిబ్రవరి 1 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ఐసీఏఐ కేంద్ర కమిటీ సభ్యుడు డా. పీఎస్ జగన్‌మోహన్‌రావు, ఐసీఏఐ దక్షిణ భారత చైర్మన్ వి.మురళి, హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ సూర్య ప్రకాశం, సుంకర పాపారావు, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.